# ఋతువులు

మన భారతీయ కాలవిభజన ప్రకారం రెండు మాసముల కాలాన్ని ఒక ఋతువు అంటాము. పిల్లలూ - మరి రెండు నెలలకి ఒక ఋతువు అంటే సంవత్సరానికి ఎన్ని ఋతువులు వస్తాయి చెప్పండి ? ..

అవును - ఆరు ఋతువులు వస్తాయి అన్న మాట. మరి అవి ఏమిటి ?

- వసంత ఋతువు
- గ్రీష్మ ఋతువు
- వర్ష ఋతువు
- శరదృతువు
- హేమంత ఋతువు
- శిశిర ఋతువు

మరి ఇవి యే యే మాసాలలో వస్తాయో ఇప్పుడు చూద్దామా ?

వసంత ఋతువు - చైత్ర , వైశాఖ మాసములు
గ్రీష్మ ఋతువు - జ్యేష్ఠ , ఆషాఢ మాసములు
వర్ష ఋతువు - శ్రావణ, భాద్రపద మాసములు
శరదృతువు - ఆశ్వీయుజ, కార్తీక మాసములు
హేమంత ఋతువు - మార్గశిర, పుష్య మాసములు
శిశిర ఋతువు - మాఘ, ఫాల్గుణ మాసములు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ ఋతువుల ప్రస్తావన మహాభారతంలో భీష్మ పితామహుడు చెప్పిన పద్యంలో కూడా ఉంది చూడండి..

కలాః కాష్ఠాశ్చ యుజ్యంతే ముహూర్తాశ్చ దినని చ
అర్థ మాసాశ్చ మాసాశ్చ నక్షత్రాణి గ్రహాస్తథా
రుతవశ్చాపి యుజ్యంతే తథా సంవత్సరా అపి
ఏవం కాల విభాగేన కాలచక్రం ప్రవర్తతే
తేషాం కాలాతిరేకేణ జ్యోతిషాంచ వ్యతిక్రమాత్
పంచమే పంచమే ద్వౌ మసౌ ఉపజాయతః
ఏషామభి అధిక మాసాః పంచ చ ద్వాదశ క్షవాః
త్రయోదశానాం వర్షాణాం ఇతి మే వర్తతే మతిః

ఈ పై దానికి అర్థం ఏమిటో తెలుసా పిల్లలూ ? కాష్ఠలు, ముహూర్తములు, దినములు, పక్షములు, మాసములు,నక్షత్రములు, గ్రహములు, రుతువులు, సంవత్సరములు, మొదలైన సమయ విభాగములతో కాల చక్రము నడుస్తూ ఉంటుంది అని.

అదర్రా పిల్లలూ మన ఋతువులు వాటి విశేషాలు.

**Keywords:**
**vasanta Rutuvu - chaitra , vaiSAkha maasamulu**
**greeshma Rutuvu - jyEshTHa , aashaaDha maasamulu**
**varsha Rutuvu - SrAvaNa, bhAdrapada mAsamulu**
**SaradRutuvu - ASwIyuja, kArtIka mAsamulu**
**hEmanta Rutuvu - mArgaSira, pushya mAsamulu**
**SiSira Rutuvu - mAgha, phAlguNa mAsamulu**



PDF created with pdfFactory trial version www.pdffactory.com